క్లుప్తంగా

ఆర్థిక సాయం



పలిమెల: మండల కేంద్రానికి చెందిన జనగామ పుష్ప అనారోగ్యంతో బాధపడుతుంది. విషయాన్ని తెలుసుకున్న యువ జనత ఫౌండేషన్ సభ్యులు సోమవారం వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది బుద్దార్తి నవీన్, జల్లారం సర్పంచ్ హరీష్, సభ్యులు రాజు, జనగామ సురేష్, వినోద్, వంశీ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచార కమిటీ కో కన్వీనర్‌గా శ్రీనివాస్



కాటారం: కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో కన్వీనర్‌గా నాయిని శ్రీనివాస్‌ను నియమించినట్లు మండల ప్రచార కమిటీ కన్వీనర్ కుంభం రమేష్‌రెడ్డి సోమవారం తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన శ్రీధర్ బాబు, శ్రీను బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

నియామకం



ఎస్ఎస్ తాడ్వాయి: తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నార్లాపూర్ గ్రామానికి చెందిన ఇప్ప నాగేశ్వర్‌రావును నియమించారు. ఈ మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క నియామక పత్రాన్ని నాగేశ్వర్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఉపాధ్యక్షులుగా పదవి నియమించడంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే సీతక్క, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, మండల నాయకులకు ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

పౌర హక్కులపై అవగాహన



చిట్యాల: పౌరహక్కుల దినోత్సవాన్ని ఎస్సై రమేష్ ఆదేశాల మేరకు సెకండ్ ఎస్సై ఎండీ షాఖాన్ మండలంలోని చింతకుంటరామయ్యపల్లిలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు అస్లాం, లింగన్న, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి



శాయంపేట : అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని పరకాల రూరల్ సీఐ మల్లేష్ సూచించారు. మండలంలోని పెద్దకోడెపాకలో పోలీసులు సోమవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

చిట్యాల: బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. మండలంలోని గిద్దెముత్తారం, అందుకుతండా, వెంచరామి, కాల్వపెల్లిలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ ఖజానాతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడాలని, కావున కమలం గుర్తుకే ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి అన్నారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి గెలుపు కోరుతూ నాయకులు సోమవారం 14వ వార్డు జంగేడులో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మధుసుదన్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజలందరూ బీజేపీని కోరుకుంటున్నారని నరేంద్ర మోదీ ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజలకు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మరుగుదోడ్లు ఇచ్చిందన్నారు. ఉజ్వల జ్యోతి గ్యాస్ కనెక్షన్, రైతులకు ఎరువులపై సబ్సిడీ, కరోనా సమయంలో ఉచిత వ్యాక్సిన్, ముద్ర లోన్స్, ఉచిత రేషన్ బియ్యం ఇచ్చారన్నారు. ప్రజలందరూ బీజేపీకి అవకాశం ఇవ్వాలని చందుపట్ల కీర్తిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, జిల్లా కార్యదర్శి దొంగల కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వేశాల సత్యవతి, అర్బన్ ప్రధాన కా ర్యదర్శి కృష్ణ కాంత్, బూత్ అధ్యక్షుడు దొంగల సుదర్శన్, భాస్కర్ పాల్గొన్నారు.



చిట్యాల: ప్రచారం నిర్వహిస్తున్న చందుపట్ల కీర్తిరెడ్డి

రేగొండ: బీజేపీ అధికారంలోకి వస్తే బీసీలకే ముఖ్యమంత్రి పదవి ఇస్తామని కేంద్ర మంత్రి అమిత్‌షా ప్రకటించినట్లు ఆ పార్టీ నాయకులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి, వెన్నంపల్లి పాపయ్య అన్నారు. రేగొండ మండలంలోని రేపాకపల్లె, కొత్తపల్లిగోరిలోని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో చేరగా వారికి కడువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా అన్ని కుల సంఘాల నుంచి భారీ సంఖ్యలో బీజేపీలోకి చేరికలు జరుగుతున్నయన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డిని భారీ మెజారిటీతో విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నిషిధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రసాద్ రావు నాయకులు సుంకరి మనోహర్, పెండ్యాల రాజు,బమ్మ తిరుపతి, అప్పని చంద్రమౌళి, ఎంబాడి తిరుపతి,రాంబాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: ప్రచారంలో నాయకులు

సామాజిక తనిఖీపై సమీక్ష సమావేశం

మహదేవపూర్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో ఉపాధిహామీ సామాజిక తనిఖీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నేటి నుంచి గ్రామ పంచాయతీల వారిగా 13వ సామాజిక తనిఖీ బృందం ఉపాధిహామీ ద్వారా చేసిన పనుల వివరాలను నమోదు చేసుకుంటుందన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెట్లు అందరు పాల్గొని తనిఖీ బృందానికి చేసిన పనులను చూపించి వారికి సహకరించాలన్నారు. ఎంపీఓ ప్రసాద్, ఏపీఓ రమేష్ తనిఖీ బృందం ఇన్‌చార్జ్ రాజేష్, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ రవీంద్రనాథ్

‘ఎస్ఎస్‌యూఐ నాయకులు ఏ పార్టీలో చేరలేదు’

భూపాలపల్లి రూరల్: ఎస్ఎస్‌యూఐ నాయకులు ఏ పార్టీలో చేరలేదని ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టెవాడ సురేష్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సురేష్ మాట్లాడుతూ.. ఎస్ఎస్‌యూఐలో ఎలాంటి మెంబర్ షిప్ లేని వ్యక్తి బీఆర్ఎస్‌లో చేరితే ఎస్ఎస్‌యూఐ విద్యార్థి అని ప్రచారం చేయడం సరికాదన్నారు. మున్సిపల్ పరిధి22వ వార్డులో కొంత మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరితే వారు ఎస్ఎస్‌యూఐ నాయకులని అసత్య ప్రచారం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీని దెబ్బ తీసే ప్రయత్నం చేస్తే ఊరుకోం అన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ఆకుదారి సరోవరం, నియోజకవర్గ అధ్యక్షుడు చిట్యాల అఖిల్, పురుషోత్తం, అనూప్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మట్టెవాడ సురేష్

ఒకరికి గాయాలు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన శ్రీరాముల పోచం దిచక్రవాహనంపై అదుపు తప్పి పడిపోయి తీవ్రగాయాలయ్యాయి. సోమవారం మహదేవపూర్ నుంచి కాళేశ్వరం వస్తుండగా అన్నారం మూల మలుపు వద్ద బైక్ అదుపుతప్పి పడిపోగా.. తలకు, పక్కటెముకలకు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు మహదేవపూర్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్‌కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

టేకుమట్ల: బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు, మండలంలోని రామకిష్టాపూర్(వి), పంగిడిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలతో పాటు, బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోని ప్రజలకు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం కేవలం తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సట్ల రవి, ఆకునూరి తిరుపతి, సర్పంచ్, ఎంపీటీసీలు ఉమేందర్‌రావు, అడగాని లతారామారావు, గందం సారయ్య, బిక్కినేని ఉమేందర్‌రావు, ఆది రఘు, నిమ్మల స్వామి, బండెల నరేష్, బొడ్డు సదానంధం, అచ్చె లచ్చన్న, బీనవేని శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

‘ఆరు గ్యారంటీ’లను అమలు చేస్తాం..

మంగపేట: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ఆ పార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య అన్నారు. మండలంని కమలాపురంలో సోమవారం ఆరు గ్యారంటీల కరపత్రాలను పంచుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలువడం ఖాయమన్నారు. కొంత మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు పనిగట్టుకుని చెడు ప్రచారం చేస్తున్నారన్నారు. అదే విధంగా మండలంలోని మంగపేట, కోమటిపల్లి, మల్లూరు, రాజుపేట, నర్సింహసాగర్‌లో కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ మండల అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ, మండల నాయకులు భగవాన్‌రెడ్డి, చాద మల్లయ్య, షెమీమ్‌పాష, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

పరకాల : ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోలీసులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించడంతో పాటు సామాజిక సేవలో భాగస్వాములు కావడంతోనే యువతకు స్ఫూర్తినిచ్చినట్లు అవుతుందని వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ పుల్లా రవీందర్ అన్నారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలను పురస్కరించుకొని పరకాల పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం ఓ గార్డెన్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసీపీ రవీందర్ హాజరై స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొన్న యువకులను, స్వచ్ఛంద సేవ సంస్థల నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు శాంతిభద్రతల కోసం పోలీసులు చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు సహకారంగా నిలవాలని కోరారు.కార్యక్రమంలో పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్, పరకాల, ఆత్మకూరు, శాయంపేట సీఐలు వెంకటరత్నం, రవిరాజ్, మల్లేశ్‌తో పాటు ఎస్సైలు, ఏఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీపీ పుల్లా రవీందర్

ప్రజల చూపు కాంగ్రెస్ వైపు



టేకుమట్ల: పార్టీలోకి ఆహ్వానిస్తున్న సత్యనారాయణరావు



మహాముత్తారం: పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

టేకుమట్ల: రాష్ట్రం మొత్తం ప్రజల చూపు కాంగ్రెస్ వైపు ఉందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు గాదర్ల అశోక్, నియోజక వర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు, మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని వెలిశాల సర్పంచ్ చింతలపెల్లి విజస్వామిరావుతో పాటు, మాజీ సర్పంచ్ సర్పంచ్ నాజిరిన్‌పర్వీన్‌కమురోద్దిన్, బీఆర్ఎస్ మండల నాయకులు వంగ నరేష్‌తో పాటు పలువురు నాయకులు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే చిట్యాల మండలంలోని గుంటూరుపల్లి ఉపసర్పంచ్ పాలెపు రాంబాబు పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చేతి గుర్తుకే ఓటు వేసి కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని కోరారు. జిల్లా, మండల నాయకులు ఉన్నారు.

మహాముత్తారం: ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు సోమవారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో పార్టీ మేనిఫెస్టో పత్రాలతో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. గ్రామంలోని వివిధ వార్డుల్లో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ సెక్రటరి తూటి భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడువలి, సింగిల్ విండో డైరెక్టర్ సాంబశివరెడ్డి, మాజీ ఎంపీటీసీ వావిళ్ల పాపయ్య, నాయకులు నవరాంనాయక్, రంగు రవి, భాస్కర్, తదితరులు ఉన్నారు.

మల్హర్: మండలంలోని రుద్రారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఆరు గ్యారంటీలపై సోమవారం ఇంటింటా తిరుగుతూ.. నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీ కార్డులను గ్రామస్తులకు అందించి వివరించారు. పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సంగెం రమేష్, తిరుపతి, రమేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు



ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ కావిరి పద్మ

కన్నాయిగూడెం: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు జరుగుతుందని సర్పంచ్ కావిరి పద్మ అన్నారు. మండలంలోని బుట్టాయిగూడెంలో సోమవారం ప్రచార కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికీ తిరిగి బొట్టుపెట్టి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను వివరించారు. ప్రతీ ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి బడె నాగాజ్యోతిని భారి మెజారీటీ గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎసీస్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు సునార్కని సుధకరఖ, పోషయ్య, సూర్యరావు, జనగం సత్యం, దుర్గారావు, కొండ గొర్ల వెంకన్న, నాగరాజు, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

ఏటూరునాగారం: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు జరుగుతుందని ఆ పార్టీ నాయకులు అన్నారు. మండలంలోని చల్పాకకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, మండల అధ్యక్షుడు గడదాసు సునిల్‌కుమార్, ఎంపీటీసీ కోట నరసింహులు, గ్రామ అధ్యక్షుడు బోడ శంకర్ అధ్వర్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పలక నర్సింహులు, కొర్రం ప్రవీణ్‌కుమార్, కర్నే ప్రవీణ్, కర్నే ఆదినారాయణ, అంతటి వెంకటేష్ ఉన్నారు.

పుట్ట మధును గెలిపించాలి



మహదేవపూర్: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



మహాముత్తారం: యామన్‌పల్లిలో..

మహాముత్తారం: మంథని ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి పట్టు మధును గెలింపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. మండలంలోని యామన్‌పల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తు మేనిపెస్టోతో పాటు పుట్ట మధు సొంతంగా ఏర్పాటు చేసిన మేనిపెస్టోను ఓటర్లకు వివరించారు. పుట్ట మధుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ సోమ శాంతకుమార్, మండలపార్టీ అధ్యక్షుడు రాజు, సర్పంచ్ రత్నం బక్కయ్య పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మేనిఫెస్టోతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకల గురించి వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి పుట్టమాధుకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాల్మన్, యుత్ అధ్యక్షుడు అలీం, రాకేష్, ఉపాధ్యక్షుడు, రామయ్య, మహిళా నాయకురాలు కేదారి గీతబాయి, సీనియర్ నాయకులు, పెండ్యాల మనోహర్, అన్కారి ప్రకాశ్, కాశేశ్వర దేవలయం మాజీ చెర్మన్ గుడల కృష్ణముర్తి, అన్కారి ప్రభాకర్, మహేష్, మసుద్ అలీ, సాజీద్, కుంభం పద్మ, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో స్పెషల్ డీఎస్సీ నిర్వహించాలి

వెంకటాపురం(కె): ఏజెన్సీలో స్పెషల్ డీఎస్సీ నిర్వహించాలని గోండ్వానా సంక్షేమ పరిసత్ జిల్లా అధ్యక్షుడు రేగ గణేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీలో ఆదివాసీ విద్యావంతులు ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులగా మిగిలి పోయో ప్రమాదం ఏర్పడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ విద్యా విధానంపై శ్వేత పత్రం విడుదల చేసి విద్యా, ఉద్యోగ విధానంపై కచ్చితమైన చట్టాలు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహారావు, బాడిస సురేష్, ప్రతాప్, కనితి వెంకట కృష్ణ అనిల్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

నిర్మాణాలు పూర్తయ్యేదెప్పుడో?



కొంగాలవాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి



గాజుల ఒర్రెపై నిర్మిస్తున్న బ్రిడ్జి

- నత్తనడకన బ్రిడ్జిల నిర్మాణ పనులు
- 25 గ్రామాల ప్రజలకు తప్పని తిప్పలు

వాజేడు: వాజేడు, గుమ్మడిదొడ్డి గ్రామాల మధ్యన నిర్మిస్తున్న బ్రిడ్జిల నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయి. వర్షాకాలంలో పనులను ప్రారంభించిన ఇప్పటికీ పూర్తి కాలేదు. వాజేడు మండల కేంద్రం సమీపలో గాజుల ఒర్రెపై హై లెవెల్ వంతెన నిర్మాణ పనులు చేపట్టారు. కొంత మేర పనులు జరిగిన తరువాత వర్షాలు రావడంతో పనులను నిలిపి వేశారు. వర్షాలు తగ్గిన తరువాత తిరిగి పనులను చేపట్టిన పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. వాజేడు సమీపంలో కొంగాల వాగుపై బ్రిడ్జి నిర్మాణం వర్షాలు రావడంతో కొంత మేర పనులను చేసి నిలిపివేశారు. ప్రస్తుతం హైలెవెల్ వంతెన పనులు జరుగుతుండగా కొంగాల వాగుపై వంతెన నిర్మాణ పనులను మాత్రం తిరిగి ఇంకా ప్రారంభించలేదు.

25 గ్రామాలకు తప్పని తిప్పలు


ఈ రెండు బ్రిడ్జిల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో 25 గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మండల కేంద్రానికి ఏదో ఒక పని మీద ప్రజలు వస్తారు. చుట్టు తిరిగి జగన్నాథపురం మీదుగా వాజేడుకు వస్తున్నారు. మండల కేంద్రానికి అవతలి వైపున గుమ్మడి దొడ్డి నుంచి టేకులగూడెం వరకు ఉన్న గ్రామాల ప్రజలకు ఈ రహదారిపైనే వాజేడుకు రావాల్సి ఉంటుంది. పనులు పూర్తి కాక పోవడంతో ప్రజలు ఇబ్బందులను పడుతున్నారు.

రైతులకు తప్పని ఇబ్బందులు

మండల కేంద్రం నుంచి గుమ్మడిదొడ్డి గ్రామం వరకు రైతులు మిర్చి పంటలను సాగు చేస్తారు. వ్యవసాయ సీజన్‌లో తప్పని సరిగా ఈ రహదారి అవసరం. రహదారి సౌకర్యం సక్రమంగా లేక పోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా కాంట్రాక్టర్లు త్వరిత గతిన బ్రిడ్జిల నిర్మాణ పనులను పూర్తి చేయ్యాలని ప్రజలు కోరుతున్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

రేగొండ: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సీఐ వేణు చందర్ సోమవారం పరిశీలించారు. దుంపిల్లపల్లి, భాగిర్థిపేట, రంగయ్యపల్లి, రేగొండ, కొత్తపల్లి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆయన వెంట ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న సీఐ